# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పరమావధి

- బీఆర్ఎస్ అభ్యర్థి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- చందానగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజులారెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నవద్వీప అపార్ట్‌మెంట్ వాసులు

కొండాపూర్, నవంబర్ 11 : శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పరమావధిగా కృషి చేస్తున్నట్లు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. మీ సేవకై పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించేలా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### గాంధీకే.. మా మద్దతు..
### – మైహోమ్ నవద్వీప అపార్ట్‌మెంట్ వాసులు

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటామని హైటెక్‌సిటీలోని మైహోమ్ నవద్వీప అపార్ట్‌మెంట్ వాసులు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వారు అపార్ట్‌మెంట్ వాసులు ఆయనకు స్వచ్ఛందంగా మద్దతును ప్రకటించారు. అనంతరం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీకి మద్దతు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ లీడర్లు తమ రాష్ట్రాల్లో అమలులో లేని పథకాలతో తెలంగాణ ప్రజలను బోల్తా కొట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి కుయుక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నవద్వీప అపార్ట్‌మెంట్ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి :
### మసీద్‌బండలో అరెకపూడి

**శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశా.. మరోసారి ఆశీర్వదించండి.. అని అరెకపూడి గాంధీ ప్రజలను అభ్యర్థించారు. శనివారం మసీద్‌బండలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రచారం చేపట్టారు. మహిళలు గాంధీకి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మసీద్‌బండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్, తదితరులు

# గాంధీ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి

- మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్



మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



గచ్చిబౌలి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

మియాపూర్ , నవంబరు 11 : గత పదేండ్లుగా నియోజకవర్గం ఎంతో పురోగతి చెందిందని, మరింతగా అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని అధిక మెజార్టీతో గెలిపించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రజలను కోరారు. గాంధీకి మద్దతుగా మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో పార్టీ శ్రేణులతో కార్పొరేటర్ శ్రీకాంత్ శనివారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ ఉమ్మడి పాలనలో ఎంతో వెనకబడి ఉన్నదని, గాంధీ తోడ్పాటుతో రూ. 100 కోట్లకు పైగా నిధులను వెచ్చించి మౌలిక వసతులను కల్పించుకున్నామన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ గాంధీకి ఓటు వేయాలంటూ ప్రచారం చేపట్టారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

### పనిచేసే పార్టీకి ఓటేయ్యాలి :
### మాజీ కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గం ప్రశాంతిహిల్స్, ఖాజగూడ సాయివైభవ్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీరుడి గణేశ్ ముదిరాజ్, చెన్నంరాజు, నరేశ్, సతీశ్ ముదిరాజ్, శంకరి రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలని ర్యాలీ

మియాపూర్ , నవంబరు 11 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచేందుకు బీఎల్ఓలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఇండ్లకు స్టిక్కర్ల ఏర్పాట్లు, ప్రధాన కూడళ్లలోబ్యానర్ల ప్రదర్శన చేపట్టారు. శనివారం ప్రతి ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, జీహెచ్ఎంసీ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిమాదాపూర్ మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ కమాన్, పరిసర ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు. ఓటింగ్ శాతం పెంపుతో ఆదర్శంగా నిలవాలని నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు.

**Advertisement detailing petition**
**C.P. No. 58/HYD/2023**
**Notice of Petition**

A Company Petition bearing C.P. No. 58/HYD/2023 was filed under S. 61 (1)(b) of The Companies Act, 2013 Read With Rule 71 of the National Company Law Tribunal Rules, 2016 by PXP Services Private Limited, having its registered office at Skootr Managed Office, Unit 5 (1st Floor), Block C RMZ Futura, Plot No.14 and 15, Phase 2, HITEC City, Hyderabad-500081, represented by its authorised representative and Director Mr. Ashwani Kumar, (DIN No. 07907450), R/o Flat No. G-13, Sy No. 169P, SK Wonders, NCB Botanical Garden Road, Masjid Banda, Kondapur, Hyderabad- 500084, before the Hon'ble National Company Law Tribunal-Hyderabad Bench-II, for consolidation of equity share capital.

The said application was presented before the Hon'ble National Company Law Tribunal- Hyderabad Bench-II on 19/10/2023 and the said petition is fixed for hearing before the Bench on 12/12/2023.

Any person desirous of supporting or opposing the said Company Petition should send to the Petitioner's advocate, notice of his intention, signed by him or his advocate, with his name and address, to reach the Petitioner's advocate not later than two days before the date fixed for the hearing of the petition. Where he seeks to oppose the petition, the grounds of opposition or a copy of his affidavit shall be furnished with such notice. A copy of thePetition will be furnished by the undersigned to any person requiring the same on payment of the prescribed charges for the same.

Sd/- Mamilla Ashwin Reddy
Advocate for petitioner)
Address: #431, C-38, Road No. 11, Filmnagar Jubilee-hills, Hyderabad-500096, Ph: 9711163947

## బీఆర్ఎస్‌లో చేరిక



కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ శనివారం ప్రారంభించారు. పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అనంతరం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– కొండాపూర్, నవంబర్ 11

## అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు



వేంకటేశ్వర స్వామి వారి సంకీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

మాదాపూర్, నవంబర్ 11: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో వేంకటేశ్వర స్వామి సంకీర్తనల స్వరార్చన ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య స్వరార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ సాయి సరస్వతి మ్యూజిక్ అకాడమీ సంస్థ గురువు జేఎన్ గిరిజాకుమారి తన శిష్య బృందంతో కలిసి అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించి అలరించారు. అనంతరం అన్నమాచార్య భావనా వాహిని సంస్థ అధ్యక్షులు డా. నంద కుమార్ కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.

## అనాథాశ్రమానికి చేయూత



రూ. 19 వేల చెక్కును అందజేస్తున్న 'నవద్వీప' ప్రతినిధులు

కొండాపూర్, నవంబర్ 11 : అనాథ చిన్నారుల బాగోగులకు తమ వంతుగా ఆర్థిక సాయం అందించినట్లు హైటెక్‌సిటీలోని మైహోమ్ నవద్వీప ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. చందానగర్‌లోని తపస్వీ అనాథాశ్రమం చిన్నారులకు బట్టలు, భోజన వసతుల కోసం శనివారం రూ. 19వేల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. సామాజిక సేవలో భాగస్వాములవ్వడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులోనూ సేవలు కొనసాగుతాయని ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు.

## క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం



రోగికి రూ.20 వేల చెక్కును అందిస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్

మాదాపూర్, నవంబర్ 11: గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చేయూతగా హోప్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శాంతినగర్‌కు చెందిన రాజ్‌కుమార్ గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం అతడికి హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ చేతుల మీదుగా రూ. 20 వేల చెక్కును అందజేశారు. కాగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని చేయడం నేటితో ఏడాది పూర్తయినట్లు చెప్పారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.